ఉచిత అంబలి కేంద్రం ప్రారంభం

అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి

ఉప్పల్, మార్చి 31: నాచారం మెయిన్ రోడ్ వద్ద డీడీఎల్ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి కేంద్రాన్ని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భగా నిర్వాహకులను అభినందించారు.కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జిరాగిడి లక్ష్మారెడ్డి, గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

మల్కాజిగిరి, మార్చి 31:ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ చేసిన ఇద్దరిని అరెస్టు చేసిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు, ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. లక్ష్మీనగర్ కాలనీలో బుధవారం ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ చేశారు. పోలీసు కేసు నమోదు చేసుకుని అనుమానాస్పదంగా తిరుగుతున్న హస్మత్‌పేటక్ చెందిన కౌశిక్, ఎల్బీ నగర్‌కు చెందిన రవితేజలను పోలీసులు అధుపులోకి తీసుకుని తమదైన శైలిలో ప్రశ్నించడంతో చోరీ చేసినట్లు తెలిపారు. వారి నుంచి రూ.9లక్షల నగదు, 12తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు.

నేటి నుంచి ఎల్లమ్మ కల్యాణోత్సవ వేడుకలు

కీసర, మార్చి 31: కీసరలోని పెద్దమ్మ పెద్దిరాజు, రేణుకా ఎల్లమ్మ జమదగ్ని మునిరాజుల కల్యాణ మహోత్సవం వేడుకలను ఈనెల 1,2వ తేదీల్లో నిర్వహిస్తున్నామని ముదిరాజ్ సంఘం నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10గంటలకు అమ్మవార్లకు పుట్ట కమ్ముట, సాయంత్రం 5గంటలకు పుట్ట బంగారం తెచ్చుట, రాత్రి 7గంటలకు అమ్మవార్లకు గంగ తిప్ప ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

కాప్రా సర్కిల్‌లో ఆస్తిపన్ను కలెక్షన్లు రూ.60.37 కోట్లు

కాప్రా: సర్కిల్‌లోని 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సోమవారం సాయంత్రం వరకు ఆస్తిపన్ను మొత్తం రూ.60.37 కోట్లు వసూలైంది. కాప్రా సర్కిల్ ఆస్తి పన్ను వసూలు టార్గెట్ రూ.61.19 కోట్లు కాగా, లక్ష్యానికి కేవలం రూ.81.81 లక్షలు మాత్రమే తక్కువగా రూ.60.37 కోట్లు వసూలు అయ్యాయి. ఆస్తి పన్ను తుది వివరాలు మంగళవారం అందుతాయని అధికారులు వెల్లడించారు.

కురుమల ఐక్యతకు కృషి చేయాలి

ఉప్పల్ మార్చి 31: కురుమ సంఘం ఎన్నికల్లో అందరూ ఐక్యంగా ఉండి రాష్ట్ర ఎన్నికల్లో పాల్గొనుటకు కురుమ కులస్తులందరూ సంఘ సభ్యత్వం చేయించాలని రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొరిగే రమేశ్ కోరారు.ఉప్పల్ జోన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి ఆలయంలో సోమవారం కురుమ సంఘం సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. గొరిగే బక్కయ్య కురుమ జ్ఞాపకార్థంగా రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి ప్రముఖ హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేశ్ కురుమ ,కురుమ విద్యార్థుల శిక్షణ కోసం ఉప్పల్ కురుమ సంఘానికి డెల్ కంప్యూటర్‌ను బహూకరించారు. ఈనెల3న రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న దొడ్డి కొమురయ్య కురుమ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



మేడ్చల్: ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు చెబుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, నాయకులు

మల్కాజిగిరి: మౌలాలి సాదుల్లానగర్‌లో ఈద్గాలో రంజాన్ సందర్భంగా మైనార్టీలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

కాప్రా ఈద్గా మైదానంలో ఈద్గా కమిటీ చైర్మన్ ముస్లిం మత పెద్దలు స్థానికులతో కలిసి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

త్యాగానికి ప్రతీక రంజాన్

- భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు
- ఈద్గాల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- ఆలింగనం చేసుకొని, పండుగ శుభాకాంక్షలు
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి,మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి

జవహర్‌నగర్‌లోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

జోన్ బృందం: రంజాన్ పండుగను ముస్లింలు సోమవారం ఘనంగా నిర్వహించారు.సుదీర్ఘ ఉపవాస దీక్షను రంజాన్ పండుగతో ముస్లింలు విరమించారు. ఈ సందర్భంగా ఈద్గాల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనార్టీ నాయకులను ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు.

మల్లాపూర్ కైలాసగిరికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నిసార్ అహ్మద్ గోరి ఇంట్లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ శివారెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ మదర్ వలి



ప్రార్థనలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారపల్లిలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి



మల్లాపూర్:బీఆర్ఎస్ నాయకుడు రిజ్వాన్ నివాసంలో రంజాన్ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

ఘట్‌కేసర్‌లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ పరశురాం, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు

శామీర్‌పేట మండలంలో ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు చెపుతున్న నాయకులు

ఈద్గాలను సందర్శించిన మల్కాజిగిరి డీసీపీ పీవీ పద్మజ ఐపీఎస్, కుషాయిగూడ ఏసీపీ మహేష్, జవహర్‌నగర్ సీఐ సైదయ్య

రోడ్ల విస్తరణతో మారనున్న జవహర్‌నగర్ రూపురేఖలు

హెచ్ఎండీఏ అధికారులతో కలిసి రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్ సుచరిత

జవహర్‌నగర్, మార్చి 31: రోడ్ల విస్తరణతో జవహర్‌నగర్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని, శరవేగంగా నలువైపులా రహదారుల పనులు జరుగుతున్నాయని తహసీల్దార్ సుచరిత అన్నారు. కలెక్టర్ గౌతమ్ పోట్రు ఆదేశాల మేరకు తహసీల్దార్ సుచరిత ఆధ్వర్యంలో కార్పొరేషన్‌లోని చెన్నాపురం చౌరస్తా నుంచి నలువైపులా విస్తరిస్తున్న రోడ్డు పనులను సోమవారం హెచ్ఎండీఏ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు ఎలాంటి ఆటంకాలు లేవని, పనులు వేగంగా జరుగుతున్నాయని, చెన్నాపూర్ నుంచి డెంట్‌కాలేజీ రోడ్డులో విస్తరణ పనులు మొదటిదశకు చేరువలో ఉందని, కరెంటు స్తంభాలు, చెట్లను తొలగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎండీఏ ఏఈఈ జీవన్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమేష్,టీపీఓ శ్రవంతి, రెవెన్యూ, మున్సిపల్, హెచ్ఎండీఏ సిబ్బంది పాల్గొన్నారు.

పలు చోట్ల నలుగురు అదృశ్యం

శివలీల ముగ్గురు పిల్లలు (ఫైల్)

పీర్జాదిగూడ మార్చి 31: తల్లితో సహా ముగ్గురు పిల్లలు అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా ముష్టిపాది గ్రామానికి చెందిన ఎస్.రాముడు భార్య శివలీల(25) కూతురు ఇద్దరు కుమారులతో కలిసి బోడుప్పల్‌లో ఉంటున్నారు. స్థానికంగా కూలీ పని చేస్తున్నాడు. గతనెల 23న ఉదయం తన భర్త పనికి వెళ్లగానే శివలీల ముగ్గురు పిల్లలతో బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో సోమవారం రాముడు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

డిగ్రీ విద్యార్థి

మల్కాజిగిరి: డిగ్రీ విద్యార్థి అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై గణేష్ కథనం ప్రకారం..పటేల్‌నగర్‌కు చెందిన మోసస్ (20) డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఆదివార ం ఇంట్లో జరిగిన చిన్న గొడ వల్ల మోసస్ బయటకు వెళ్లి రాత్రికి తిరిగి ఇంటికి రాలేదు. ఆయన కోసం కుటుం బ సభ్యులు వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో తల్లి శీల పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎర్లీ బర్డ్ స్కీంను సద్వినియోగం చేసుకోండి

మియాపూర్, మార్చి 31: ఆస్తి పన్ను చెల్లింపునకు ప్రభుత్వం కల్పించిన ఎర్లీ బర్డ్ స్కీం పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి కోరారు. ఈనెల 30వరకు ఇందుకోసం గడువు ఉన్నందున అడ్వాన్స్ పన్నులు చెల్లించి ఐదు శాతం రాయితీ పొందాలని కోరారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను మొత్తాన్ని ఏకకాలంలో ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా చెల్లించి ఐదు శాతం రాయితీని పొందాలన్నారు.

బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ



మాజీ ఎంపీటీసీకి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, నాయకులు



మాజీ కౌన్సిలర్ తుడుం గణేశ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, మార్చి 31 : అనారోగ్యంతో మృతి చెందిన, ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నేతలను ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సోమవారం పరామర్శించారు. మేడ్చల్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నేత నడికొప్పు నాగరాజు తండ్రి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నడికొప్పు చిన్న నర్సింహ ముదిరాజ్ ద్వాదశ దిన శర్మ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని, శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ కౌన్సిలర్ తుడుం గణేశ్‌ను, ఇటీవల మృతి చెందిన పూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ నాయకుడు బాలానందం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ బాబుయాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు నవీన్ రెడ్డి, నాయకులు రఘు, సందీప్ గౌడ్, శంకర్, మోహన్ రెడ్డి, శ్రీనాథ్, అరవింద్, రఘు, సాయి, కమల్, వెంకటేశ్, పవన్ కుమార్, నరేశ్, జీవరత్నం, సోను, ప్రవీణ్, అంజన్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రేమంటే ఇదేనా' సందేశాత్మక నాటిక ప్రదర్శన

నాటిక ప్రదర్శనలో ఓ సన్నివేశం

మల్లాపూర్, మార్చి 31: రాష్ట్ర చలన చిత్ర టీవీ నాటక రంగ అభివృద్ధి సంస్థ రాధా ఆర్ట్స్ అసోసియేషన్ సౌజన్యంతో 'ప్రేమంటే ఇదేనా' నాటిక ప్రదర్శన సోమవారం నెహ్రూనగర్ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. రక్త కన్నీరు నాగభూషణం, బళ్లారి రాఘవ అవార్డు గ్రహిత మాడుగుల కృష్ణమోహన్ రచననటన, దర్శకత్వం వహించిన ఈ నాటిక ప్రదర్శనలో నటీ నటులు తమ నటనతో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నటీ నటు లు.. జగపతి, ప్రసాద్ పాత్రలో మాడుగుల కృష్ణమోహన్, రంగస్థల టి.వి నటుడు ధనుంజయ పాత్రలో ఐరేని రమేష్‌గౌడ్, నట చంద్రకళ, సహజనటి, చలాకి తార బిరుదు గ్రహిత ప్రమీల పాత్రలో జి. మనుప్రియ, ఆకెళ్ల గోపాలకృష్ణ, దొంతి జంగయ్యగౌడ్, ఎ.వి.బి.వి రాయలు, చీనెపల్లి నాగరాజ్‌లు పాల్గొన్నారు.

కవులకు సన్మానం

మేడ్చల్, మార్చి 31: జాతీయసాహిత్య పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని వెంకటరామయ్య కాలనీ హనుమాన్ మందిర్‌లో ఉగాది సందర్భంగా ఆదివారం రాత్రి కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న 20 మంది కవులు ఘనంగా సన్మానించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఎంతో మంది కవులు తమ రచనల ద్వారా సమాజంలో చైతన్యానికి కృషి చేశారన్నారు. తమ కలం జాలువారిన సిరా చుక్కలు కోటి చుక్కలై ఉద్యమాలకు ఊపిరిపోశాయని, సమాజంలో మార్పు తీసుకువచ్చాయన్నారు. ఉగాది సందర్భంగా కవులును సన్మాంచిండం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మెదక్ డీఈవో రాధా కిషన్, జాతీయ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నర్సింలు, భూపాల సుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ అమర్నాథ్‌రెడ్డి, మల్లికార్జున, కిషన్ రావు పంతులు, వంశీ, సుధాకర్ రెడ్డి , పవన్ కుమార్, కృష్ణమాచార్య పంతులు, రాధాకృష్ణ, రఘురాం పటేల్, స్థానికులు పాల్గొన్నారు.

కవులను సన్మానిస్తున్న డీఈవో రాధాకిషన్, జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షుడు నర్సింలు తదితరులు

సేవలందించిన అధికారులను ప్రజలు మరువరు

రామంతాపూర్,మార్చి 31: రామంతాపూర్ ప్రభుత్వ హోమియో దవాఖానలో రీసర్చ్ ఆఫీసర్‌గా 33 సంవత్సరాలు రోగులకు సేవలందించిన డాక్టర్ వి. శ్రీదేవి సోమవారం పదవీ విరమణ చేశారు.కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అడిషనల్ కమిషనర్ డాక్టర్ లింగారాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పలువురు డాక్టర్లు ఆమె ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదన్నారు. సమయపాలన అంకితం భావంతో పనిచేసిన ఉద్యోగులను ప్రజలు గుర్తుంచుకొంటారన్నారు.డాక్టర్ శ్రీదేవీ తన పదవీ కాలంలోసమయ అంకిత భావంతో పనిచేశారని కొనియాడారు. శేష జీవితం ఆనందంగా ఉండాలన్నారు.కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ విజయ, ఫార్మసీ డాక్టర్ రాచందర్,తెలంగాణ ప్రభుత్వహోమియో వైద్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శిడాక్టర్ దాసరి పార్థసారథి, పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన డాక్టర్ శ్రీ దేవిని సన్మానిస్తున్న హోమియో కళాశాల ప్రిన్సిపాల్ లింగరాజు

శిల్పారామంలో నృత్య ప్రదర్శన

ఉప్పల్, మార్చి 31 : ఉప్పల్ శిల్పారామంలో ఉగాది వసంతోత్సవాల సందర్భంగా నార్తరజ ఆర్ట్స్‌అకాడమీ నాట్య గురువు నిహారిక శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.

పుష్పాంజలి, శ్లోకాలు, అలరిపు, స్వాగతం కృష్ణ, ఆనంద నర్తన, మురుగన్ కౌతం, ఇదిగో భద్రాద్రి, నమశ్శివాయతేయ్, శ్రీ విజ్ఞ రాజాం భజే, అదిగో అల్లదిగో, ఏకదంతాయ, భోశంభో, అయిగిరినందిని, గరుడ గమన, స్వరజతి, రామకోదండ రామ, నటేశకౌతం, నంది చౌల్,తందనాన, శివ పంచాక్షరీ, రామచంద్ర మంగళం అంశాలను కళాకారులు ప్రదర్శించారు . ఈ కార్యక్రమంలో వాగ్దేవి, రిత్విక, వినీషే, రిషిక, అదవిత, నేత్ర, హరిప్రియ, వర్ష, గౌరీ, మయూరి, తరుణీ, అనన్య, తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న కళాకారులు